ఆదిలాబాద్-మంచిర్యాల

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

శనివారం 18 మే, 2024,
పేజీలు 07






# మూడు వారాల ఉత్కంఠ

- ఎన్నికల ఫలితాల కోసం ఎదురుచూపు
- నేతలకు టెన్షన్.. పనులకు ఆటంకం



**అదిలాబాద్ మే 17 సూర్య మేజర్ న్యూస్**

నేతల తలరాతలు మార్చే సమయం కోసం మరో 20 రోజులు వేచి చూడాల్సిందే. లోక్ సభ ఎన్నికలు ముగిసినప్పటికీ, ఫలితాలు వెలువ దేందుకు జూన్ 4 వరకు ఆగాల్సిందే. అప్పటి వరకు వేచి ఉండాల్సి ఉంటడంతో విహారయాత్రలకో, ఇతరత్రా పనులకో కేటాయించేందుకు కొందరు నేతలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు సన్నిహితుల ప్రొద్బలంతో యాత్రలకు వెళ్లినా ఫలితాలు తెలిసేంతదాకా మనశ్శాంతితో ఉండలేమని భావిస్తున్నవారు ఉన్నారు. ప్రస్తుతానికి పోలింగ్ సరళి.. తమకు ఎక్కడెక్కడ ఓట్లు పడ్డాయి. ఎక్కడ పడలేదో అంచనాలు వేస్తున్నారు.

**కాలక్షేపమెట్ల..**

ఎన్నికల పనుల్లో బిజీగా ఉన్న వివిధ పార్టీల కార్య కర్తలు ఇప్పుడు ఫలితాలపై అంచనాలు వేస్తూ దిక్కులు చూస్తున్నారు. నిత్యం సాయంత్రం కాగానే మందు, విందులతో గడిపిన వారు ఎన్నికల ఫలితాలకు 20 రోజులు గడువు ఉండటంతో నేతలెవరూ అందుబాటులోకి రాక వారిని పట్టించుకునే వారు కరువయ్యారు. ప్రచారంలో భాగంగా పార్టీ జెండాలు పట్టుకుని తిరిగేందుకు కార్యకర్తల ఖర్చులకు డబ్బులు ఇచ్చారు. ప్రచారంలో భాగంగా ముఖ్యమైన సభలకు జనసమీకరణ పేరిట డబ్బులు దండుకున్నారు. ఇప్పుడు ఎన్నికలు అయిపోగానే నేతలెవరూ ఇందుబాటులోకి రాక కార్యకర్తలకు ఏం చేయాలో తెలియడం లేదు.

**కోడ్ గండం..**

రాజకీయ నేతల పరిస్థితి అలా ఉండగా, మన్సిపాలిటీల్లో ప్రజలకు అవసరమైన వివిధ పనులు చేయాల్సిన కొత్తగా ఏ పనులు చేపట్టలేని పరిస్థితి. జూన్ 6వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉండనుంది. అప్పటి దాకా స్టాండింగ్ కమిటీ సమావేశాల నిర్వహణకు, కొత్తగా పనులు ఆమోదానికి, పథకాల ప్రారంభానికి అవకాశం లేదు. పోలింగ్ తేదీకి దాదాపు రెండు నెలల ముందుగానే ఎన్నికల షెడ్యూల్ వెలువడటంతో అప్పటి నుంచే ఇవి నిలిచిపోయాయి.

**పనులయ్యేనా?**

జూన్ మొదటి వారంలో వర్షాకాలం అరంభమవు తుంది. వివిధ పనులు ఆలోపునే పూర్తి చేయాల్సి ఉంది. ఇప్పటికే మంజూరై, పురోగతిలో ఉన్న పనులు సైతం మందకొడిగా సాగుతున్నాయి. ఇప్పటి వరకు వివిధ ప్రభుత్వ విభాగాల సిబ్బంది ఎన్నికల విధుల్లోనే ఉండటంతో పనులు కుంటుపడ్డాయి. వర్షాకాలానికి సంబంధించిన నాలాల పూడి కతీత, ఎస్ఎన్డీపీ పనులు సైతం పూర్తి కాలేదు. అత్యవసరమైన పనులకు సైతం ఎన్నికల సంఘం నుంచి ప్రత్యేకంగా అనుమతి పొందాల్సి ఉంటుంది. ఎన్నికల కోడ్ ముగిసేంత వరకు ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు నిర్వహించే ప్రజావాణి సైతం ఉండదు.ది.

## విద్యార్థులకు సమరూప దుస్తులను

# జూన్ 12 లోగా అందించాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 17 మే సూర్య మేజర్ న్యూస్**

వచ్చే విద్యాసంవత్సరం పాఠశాలలు ప్రారంభమవుతుండటంతో ఆ లోపుగా విద్యార్థులకు సమరూప దుస్తులు, పుస్తకాలు నిర్ణీత సమయంలోగా అందించాలని కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరు వెంకటేశ్ ధోత్రే అన్నారు. శుక్రవారం రోజున పాఠశాల విద్యార్థులకు సమరూప దుస్తుల కొరకు పంపిణీ చేయబడిన గుడ్డను మండలాల వారీగా పంపిణీ చేసేందుకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన



కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారితో కలిసి కలెక్టర్ సందర్శించారు. జూన్ 10 లోగా విద్యార్థులకు సమరూప దుస్తులు అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండలాల్లో ఏర్పాటు చేసిన సెంటర్లలో ఈ పని సక్రమంగా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.



25,322 మంది బాలికలకు, 22,926 మంది బాలురకు సమరూప దుస్తులు అందించనున్నట్లు వివరించారు. దీనికోసం 1,96,031 మీటర్ల బట్టను ఈనెల 18లోగా మండలాలు చేరేవిధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యుల సహకారంతో విద్యార్థులకు జూన్ 10వ తేదీలోగా దుస్తులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులతో అన్నారు. అనంతరం పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్లను భద్రపరిచిన గోదాంను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు పాఠశాల ప్రారంభమైన వెంటనే నోట్ బుక్లను పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా విద్యార్థులకు ఎన్ని పాఠ్యపుస్తకాలు, నోట్ బుకు అవసరమవుతాయనే వివరాలు తెలుసుకుని పలు సూచనలు, సలహాలు చేశారు. అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కూల్ మరమ్మత్తుల పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులను పూర్తిచేసి పాఠశాల పున: ప్రారంభం నాటికి సిద్ధం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షణ కో ఆర్డినేటర్ కటకం మధుకర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

- ఓసి ప్రాజెక్టు ఆఫీసర్ ఎం.గోవిందరావు

**రామకృష్ణాపూర్, మే 17, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియా ఆర్కే పి ఓసిపి లో "మిషన్ లైఫ్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆర్కేపీ ఓసీ నందు హరిత ర్యాలీ, మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు, ఆర్కె పి ఓసి ప్రాజెక్టు ఆఫీసర్ ఎం.గోవిందరావు మాట్లాడుతూ.. ఉద్యోగులు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి అందరూ తమ యొక్క జీవనశైలి మార్చుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్కె పి ఓసి మేనేజర్ సుధీర్ జక్కులవారు, ఏఐటిసియు యూనియన్ ఆర్కె పి బ్రాంచ్ సెక్రటరీ ఏ.ఆంజనేయులు ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.





## నాసిరకం విత్తనాలు అమ్మితే చర్యలు

- రైతులు విత్తనాల కొనుగోలుపై అవగాహన ఉండాలి
- దుకాణదారుడి నుంచి రషీదు తప్పనిసరి
- జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

**అదిలాబాద్ మే 17 సూర్య మేజర్ న్యూస్**

రైతులకు నాసిరకం విత్తనాలు,అమ్మితే విజిలెన్స్ బృందాల ద్వారా



తనిఖీలు చేసి.. దుకా ణదారులపై చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, అన్నారు. శుక్రవారం ఇచ్చోడ మండలకేంద్రంలో పలు ఎరువుల విక్రయ దుకాణాల్లో,ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వానాకాలం సీజన్ ప్రారంభం అవుతున్నందున రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయాలన్నారు. పాతస్టాక్ స్థానంలో కొత్తస్టాక్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎవరైనా పాత స్టాక్ విక్రయిస్తే విజిలెన్స్ బృందాలతో తనిఖీలు నిర్వహించి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రైతులకు విత్తనాల కొరత లేకుండా చూడాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైన లూజు విత్తనాలు అమ్మితే తమకు సమాచారం ఇవ్వాలని అన్నారు. రైతులు ఎమైన వ్యవసాయ పనులు చేస్తే అధికారుల సలహాలు తీసుకొని పనులు చేయాలని కోరారు. రైతులు విత్తనాలు కొనేటప్పుడు, పలు జాగ్రలు పాటించాలని కోరారు. ఆయన వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి, తోపాటు సిబ్బంది ఉన్నారు.

**జాగ్రత్తలు తప్పనిసరి...**

వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి. గ్రామాల్లో రాత్రికి రాత్రి వచ్చి విక్రయించే నకిలీ విక్రయిదారుల నుంచి ఎట్టి పరిస్థితుల్లో విత్తనాలు కొనుగోలు చేయరాదు. బిజి-3 పేరుతో చలామణి అవుతున్న పత్తి విత్తనాలకు అనుమతి లేనందున ఈ రకం విత్తనాలను కొనడం, అమ్మడం నేరం. నిర్ణీత ఫార్మాట్లో ఉన్న బిల్లు (రసీదు) అనగా దుకా ణదారుని అడ్రస్ పేరు సీడ్ లైసెన్సు నంబరు జీఎస్టీ నం బరు మొదలగునవి ఉన్న రసీదును అంగీకరించాలి. విత్తన కంపెనీ పేరు విత్తన రకంపేరు, లాట్ నెంబరుగడువు తేదీ, డీలర్ సంతకం తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలి. లూజుగా ఉన్న సంచులు మరియు పగిలిన పాకెట్లు డబ్బాల్లో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదు. గడువు దాటిన విత్తనాలను ఎట్టి పరిస్థితులలో కొనరాదు. కొనుగోలు చేసిన విత్తన ప్యాకెట్ సంచి డబ్బాలపై సీలు ఉందా లేదా అని సరిచూసుకోవాలి. విత్తన పాకెట్లపై ముద్రించిన సమాచారాన్ని బిల్లులో ఉన్న వివరాలతో సరిచూసుకోవాలన్నారు. విత్తన ప్యాకెట్ బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవడం ద్వారా జన్యు స్వచ్ఛత లోపాల వల్ల లేదా మొలక శాతం తక్కువైనప్పుడు తగిన పరిహారం కోరే హక్కు రైతులకు ఉంటుందని అన్నారు.

## గుండెపోటుతో మరణించిన వాకర్‌కు నివాళులర్పించిన తోటి వాకర్స్

**మంచిర్యాల టౌన్, మే 17, సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాముని చెరువు కట్ట వాకర్స్ రీడింగ్ రూమ్ ఆవరణలో శుక్రవారం రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 15 వ తేదీ రాత్రి 8 గంటలకు హార్ట్




ఎటాక్ తో మరణించిన వాకర్ సభ్యుడు అవధూత కమలాకర్ కు చిత్రపటానికి పలువురు వాకర్స్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించినారు. ఈ సందర్భంగా పలువురు వాకర్స్ మాట్లాడుతూ నిన్నటి వరకు తమ తో కలిసిమెలిసి ఉన్న కమలాకర్ మరణం వాకర్ అసోసియేషన్ కు తీవ్ర నష్టమని పేర్కొన్నారు, కమలాకర్ పవిత్ర ఆత్మ ఎక్కడున్నా శాంతించాలని 2 నిమిషాలు మౌనం పాటించినారు. అదేవిధంగా కమలాకర్ కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఆత్మస్థైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. వాకర్స్, ప్రజలందరూ ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, చెడు వ్యసనాలకు దూరంగ ఉండాలని మనం ఆరోగ్యంగా ఉంటేనే మన పిల్లలు మన కుటుంబం ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు సలహాదారులు, కార్యవర్గ సభ్యులు, వాకర్ సభ్యులు, పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ జాతీయ అవార్డులకు దరఖాస్తుల స్వీకరణ

- జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 17 మే సూర్య మేజర్ న్యూస్**

మహిళా&శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం తరపున ఇవ్వనున్న ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ జాతీయ అవార్డులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్, జిల్లా మహిళా,శిశు,వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-2025 సంవత్సరానికి గాను అందించనున్న రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు 6 నుండి 18 ఏళ్ళలోపు బాలబాలికలు అర్హులని అన్నారు. ఆవిష్కరణ, సృజనాత్మకత, సామాజిక సేవ, పర్యావరణం, క్రీడలు,కళలు,సంస్కృతి,సైన్స్ & టెక్నాలజీతో పాటు ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన బాలల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు. ఆసక్తిగలవారు దరఖాస్తులను 31 జూలై 2024 లోపు http://awards. gov.in వెబ్సైట్లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు 9491460658 నెంబర్ని సంప్రదించాలని అన్నారు.

### నర్సరీలోని మొక్కల పెంపకంపై

## ప్రత్యేక శ్రద్ధ చూపించాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 17 మే సూర్య మేజర్ న్యూస్**

భూమిపై పచ్చదనాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరూ తమ వంతుగా



కృషి చేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ మండలంలోని అడ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. వేసవి దృష్ట్యా నర్సరీలోని -మొక్కలు ఎండిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం మొక్కలకు నీరందించి.. తగు రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీలోని పండ్ల మొక్కలకు సంబంధించిన వివరాలను -పంచాయతీ కార్యదర్శి, నర్సరీ నిర్వాహకులను అడిగి



తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి గౌడ్, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ కహుస్సేన్, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష ఫీజులు అధికంగా వసూలు చేస్తున్న ఆల్బర్ట్,శ్రీ సాయి ప్రైవేట్ ఐ టి ఐ లపై చర్యలు తీసుకోవాలి

-ఐక్య విద్యార్థి సంఘాలు

**మంచిర్యాల టౌన్, మే 17, సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా లోని ఆల్బర్ట్,శ్రీ సాయి ప్రైవేట్ ఐ టి ఐ లు పరీక్ష ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నారని వాటి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఐక్య విద్యార్థి సంఘాల (%ఎఖఎ,జీూ%) ల ఆధ్వర్యంలో మంచిర్యాల ఐ టి ఐ ల కన్వీనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు శ్రీనివాస్,చేరాల వంశీ మాట్లాడుతూ జిల్లాలోని పలు ప్రైవేట్ ఐ టి ఐ లు నిబంధనలకు విరుద్ధంగా సంబంధిత శాఖ నుండి పరీక్ష ఫీజుకు సంబంధించిన ఎలాంటి ఉత్తర్వులు రాక ముందే పరీక్ష ఫీజు తేదీ వచ్చిందని ఫీజు సుమారు 150 రూ/- లుగా ఉంటే 1000 రూపాయలు చెల్లించాలని తెలుపుతూ ఫోన్ కాల్స్ చేస్తున్నారానిన్నారు. ఆ ఐ టి ఐ కాలేజీలు విద్యార్థులకు తరగతులు నిర్వహించడం లేదని,వసతులను కూడా సమకూర్చడం లేదని,అధికారులు సదరు కళాశాలల పై చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. చెల్లించిన పరీక్ష ఫీజులకు ఎలాంటి రసీదు ఇవ్వడం లేదని,ట్యూషన్ ఫీజులకు మాత్రం తెల్ల కాగితంపై రాసిస్తున్నారని అన్నారు. సంబంధిత అధికారులు స్పందించి పరీక్ష ఫీజులను అధికంగా వసూలు చేస్తున్న ఐ టి ఐ ల పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు.



## రైతులు,ధైర్యంగా ఉండండి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**ఇచ్చోడ మే 17 సూర్య మేజర్ న్యూస్**

రైతుకు అండగా బీఆర్ఎస్ ఉంటుంది ధైర్యంగా ఉండండి,బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్,రైతులకు భరోసా ఇచ్చారు. శుక్రవారం ఇచ్చోడ మండలకేంద్రంలోని మార్కెట్ యార్డును సందర్శించి, అకస్మిక తనిఖీ చేశారు. రైతుల దగ్గరికి వెళ్లి ప్రతీ రైతు సమస్యను అడిగి తెలుసుకున్నారు. రైతులు తెలిపిన పలు సమస్యలపై తక్షణమే జిల్లా కలెక్టర్ కు ఫోనులో సంప్రదించి,తక్షణమే రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్థానిక మార్కెట్ యార్డులో కావలసిన రెండు షెడ్డులకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే రాకతో హర్షం వ్యక్తం చేశారు. ఎప్పుడూ ఏ సమస్య ఉంటుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు పార్టీ బీఆర్ఎస్ పార్టీ అన్నారు. వీరి వెంట పలు నాయకులు ఉన్నారు.



ఉన్న నన్ను సంప్రదించాలని బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రైతు పక్షమే పెట్టు బడి సహాయం కింద రైతుబంధు ఇచ్చి ఆదుకున్న ఏకైక

### అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న

## పనులను వేగిరంగా పూర్తి చేయాలి

### - జిల్లా పాలనాధికారి రాజర్షి షా



**అదిలాబాద్ మే 17 సూర్య మేజర్ న్యూస్**

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టవలసిన కనీస మౌలిక వసతులకు సంబంధించిన పనులను వేగవంతం చేసి జూన్ 10 లోగా పూర్తిచేయాలని,జిల్లా పాలనాధికారి అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశం మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశం లో విద్య, పంచాయితి, డిఆర్డివో,సిఇవో,



మున్సిపల్, పిఆర్, డి ఎల్ పి వో లు,ఈఈ, డిఇఈ, ఎఈఈ లు, పెయింటింగ్స్ ఏజెన్సీలతో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ జిల్లాలో అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ ఎంపిక చేసిన మొత్తం 678 ,లో 668, కమిటీ ఏర్పాటై అకౌంట్ ఓపెన్ చేయడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం,టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ, పెయింటింగ్, బెంచీలు. గ్రీన్ చాక్ బోర్డు,మేజర్ మైనర్ మరమ్మత్తులు, పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చేపట్టవలసిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న పనులు నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేయాలని ,సూచించారు.పాఠశాలల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని తెలిపారు. పాఠశాలల్లో తలుపులు, కిటికీలు, ఫ్లోరింగ్ తదితర వాటిని మరమ్మతులు చేయించు కోవాలనీ,అన్నారు.మరుగుదొడ్లు,లేనిచోట కొత్తవి నిర్మాణం చేపట్టాలని తెలిపారు. పాఠశాలల్లో పనులు చేపట్టక ముందు, పనులు చేపట్టిన తర్వాత వాటి ఫోటోలను తీసి పంపించాలని తెలిపారు.ఈ క్రమంలో మండలాల వారీగా ఒక్కొక్కరిని వారి పరిధిలో ఉన్న పాఠశాలల పురోగతిని అడిగి తెలుసుకొని, ఎక్కడెక్కడ ఇంకా పనులు ప్రారంభించ లేదో త్వరగా ప్రారంభించి జూన్ 10 లోగా పూర్తి చేయాలని, జూన్ 12న పాఠశాలలు ప్రారంభించబడతాయి అన్నారు.ఆలోపే పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ అభిజ్ఞాన్ , విద్యాశాఖ అధికారి ప్రణీత, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ప్రయత్నం వినూత్నం

### : డీఆర్డీవోవిజయలక్ష్మి

**నిర్మల్ ,మే 17, సూర్య మేజర్ న్యూస్**

ఓటు హక్కు వినియోగంపై చిన్నారులు చేసిన ప్రయత్నం వినూత్నమైందని డీఆర్డీవో విజయలక్ష్మి అన్నారు. పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని 100% ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ నిర్మల్ పట్టణానికి చెందిన స్వప్న – శివకుమార్ దంపతుల కుమారుడు త్రిలోచన్ ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. దీంతో డీఆర్డీవో విజయలక్ష్మి శుక్రవారం కలెక్టరేట్లో అతడిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

సన్మానిస్తున్న దృశ్యం →



## ప్రాణహిత మైదానంను సందర్శించిన ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి

**శ్రీరాంపూర్, మే 17, సూర్య మేజర్ న్యూస్:**



నస్పూర్ న్యూ నాగార్జున కాలనీలో గల ప్రాణహిత మైదానంను శుక్రవారం ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల, పరిసర ప్రాంత ప్రజల సౌకర్యార్థం అన్ని హంగులతో మైదానాన్ని నిర్మించడం జరిగిందని ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే మైదానంలో బాస్కెట్బాల్, వాలీబాల్ కోర్టులను సత్వరమే పూర్తి చేయాలని మైదానంలో లైటింగ్ మెరుగుపరచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మైదానంలోకి ఎటువంటి వాహనాలు,పశువులు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిజిఎం వర్క్ షాప్ రవీందర్, డిజిఎం సివిల్ ఆనంద్ కుమార్, ఇన్చార్జి డిజిఎం పర్సనల్ రాజేశ్వర్, వర్క్ షాప్ ఇంజనీర్ సతీష్ చక్రవర్తి , సివిల్ ఇంజనీర్ సత్యనారాయణ, సీనియర్ పిఓ పి కాంతారావు , స్పోర్ట్స్ సూపర్వైజర్ చాట్ల అశోక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ తోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### హిందూ సేవక్ సమాజ్ ఫౌండేషన్‌ని సందర్శించిన

## ఇస్కాన్ ప్రచారకులు రాధాకృష్ణ ప్రసాద్ హరే కృష్ణ



**మంచిర్యాల టౌన్, మే 17, సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల పట్టణంలోని హిందూ సేవక్ సమాజ్ ఫౌండేషన్ ని సందర్శించిన ఇస్కాన్ ప్రచారకులు రాధాకృష్ణ ప్రసాద్ హరే కృష్ణ.ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ కుటుంబానికి,సమాజానికి, దేశానికి,భగవద్గీత చాలా ముఖ్యం అని అన్నారు.అలాగే భాగవతం అనేది సూక్ష్మ శరీరానికి చాలా అవసరం అని, మనుషుల మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండడానికి తోడ్పడతాయి అని అన్నారు.హిందువులకు గోవులు, బ్రాహ్మణులు, వృద్ధులు, స్త్రీలు, పిల్లలు గౌరవించాలని అన్నారు.ఈ ఐదుగురిని గౌరవిస్తేనే మనము,మన కుటుంబం, మన సమాజం, సుఖ సంతోషాలతో ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ శాంతి, ప్రేమ, పంచడం ద్వారా దేశ ప్రగతి కి తోడు పాటు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బండవరం జగన్,రాష్ట్రీయ హిందూ పరిషత్ తెలంగాణ గోరక్ష స్టేట్ వైస్ ప్రెసిడెంట్, న్యాయవాది కొట్టే నటేశ్వర్,హిందూ సేవక్ సమాజ్ డైరెక్టర్ విజయ భాస్కర్, వ్యాపారి గుండె సురేష్ పాల్గొన్నారు.

## రైతులు విత్తన డీలర్లతో ఏఓ సమావేశం



**గుడిహత్నూర్,మే17 మేజర్ సూర్య న్యూస్**

మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం ఏఓ రేవతి వానాకాలం సన్నదం పై రైతులు విత్తన డీలర్లతో సమావేశం నిర్వహించారు ఏఓ మాట్లాడుతూ లైసెన్సులు కలిగి ఉన్న షాపుల్లో విత్తనాలు తీసుకోవాలని అలాగే రసీదులు తప్పకుండా తీసుకోవాలని సూచించారు పంట కాలం అయిపోయే వరకు రసీదులను జాగ్రత్తగా రైతులు తమ దగ్గర ఉంచుకోవాలని సూచించారు పెద్ద వర్షాలు పడిన తర్వాత విత్తనాలు నాటాలన్నారు విత్తనాల డీలర్లు విత్తనాల స్టాక్, అమ్మకం వివరాలు ప్రతి రోజు మండల వ్యవసాయ శాఖ అధికారికి తెలపాలన్నారు ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకట్రావ్ రైతులు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## రక్తపోటు పై అవగాహన కార్యక్రమం



**శ్రీరాంపూర్, మే 17, సూర్య మేజర్ న్యూస్:**

అంతర్జాతీయ రక్తపోటు దినోత్సవం సందర్భంగా నస్పూర్ డిస్పెన్సరీ లో శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి, డివై సీ ఎం ఓ డాక్టర్ పి రమేష్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు అన్ని సదుపాయాలు కల్పిస్తుందని, ఏరియాలోని అన్ని డిస్పెన్సరీలలో ఉద్యోగులకు వారి కుటుంబాలకు అన్ని పరీక్షలు నిర్వహించడానికి కావలసిన వైద్య సామాగ్రి అందుబాటులో ఉన్నాయని అన్నారు. అంతర్జాతీయ హైపర్ టెన్షన్ డే సందర్భంగా ఉద్యోగులు బిపి సంబంధిత వ్యాధుల బారిన పడకుండా ఉండడానికి ప్రతిరోజు ఉదయము సాయంత్రము 40 నిమిషాలు వ్యాయామం చేయాలని ఆహారపు అలవాట్లు తరచూ పరిశీలిస్తూ సాధ్యమైనంతగా ఉప్పు వినియోగాన్ని తగ్గించాలని అన్నారు. అదేవిధంగా మన భావితరాలకు మంచి వాతావరణాన్ని ఇవ్వడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పర్యావరణ కాలుష్యం జరగకుండా వీలైనంతవరకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అన్నారు. డిస్పెన్సరీలో నిర్వహించిన ఉపన్యాస పోటీలలో గెలుపొందిన ఉద్యోగులకు జనరల్ మేనేజర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, డీజీఎం ఏరియా వర్క్ షాప్ రవీందర్, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్, డాక్టర్ మురళీధర్, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ,అభివృద్ధి పనుల నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి


## - రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 17 మే సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనుల నిర్వహణలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఇతర కమిషనర్లు, అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్య, పౌరసరఫరాల శాఖ అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో పనుల నిర్వహణ, ధరణి లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రైస్ మిల్లులకు ధాన్యం తరలింపు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ



రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ధరణి, ప్రజావాణి కార్యక్రమాలలో అందిన దరఖాస్తులపై క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరిధాన్ని కొనుగోలు చేసి నిర్ణయించిన మద్దతు ధరను అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ప్రతి రైతు లబ్ది పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు సామర్థ్యానికి అనుగుణంగా తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.




జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని 685 ప్రభుత్వ పాఠశాలలలో పనులు చేపట్టడం జరిగిందని, ప్రతి పాఠశాలలో విద్యుదీకరణ, త్రాగునీరు, మూత్రశాలలు, తరగతి గదులలో మరమ్మత్తులు, బాలికలకు ప్రత్యేక మూత్రశాలల ఏర్పాటు తదితర పనులపై పర్యవేక్షిస్తూ నాణ్యత పాటించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, ఫర్నిచర్ పెయింటింగ్ తో పాటు విద్యా సంవత్సరం ప్రారంభంలోగా విద్యార్థిని విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో 37 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతుల వివరాలు ట్యాబ్ లలో నమోదు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని జిల్లాలో ప్యాకింగ్ చేయబడిన రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజావాణి, ధరణి కార్యక్రమాలలో వివిధ సమస్యలపై అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారి కాసబోయిన సురేష్, జిల్లా విద్యాధికారి అశోక్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, సహకార శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పని ఒత్తిడి తగ్గించి

# కనీస సౌకర్యాలు కల్పించాలి

**శ్రీరాంపూర్, మే 17, సూర్య మేజర్ న్యూస్:**

పని ఒత్తిడి తగ్గించి కార్మికులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆర్కె ఫై బి గనిలో శుక్రవారం ఉదయం 7 గంటలకు గని మేనేజర్కి ఐఎన్టియుసి శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జెట్టి శంకర్ రావు మాట్లాడుతూ గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కొంతమంది అధికారులు కార్మికులపై కావాలనే పని భారం మోపుతూ ఒత్తిడికి గురి చేస్తూ కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని అలాంటి చర్యలను వెంటనే మానుకోవాలని లేనిపక్షంలో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో పరిణామాలు ఎదుర్కోక



తప్పదని వారు హెచ్చరించారు. పని స్థలాలు వెంటిలేషన్ సౌకర్యాలు కల్పించాలని, కార్మికులకు టూల్ బాక్స్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, మెయిన్ రైడింగ్ 10 నిమిషాల ముందు ఆన్ చేయాలని, క్యాంటీన్ లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, రెస్ట్ హాల్ ఏర్పాటు చేయాలని లాకర్ సౌకర్యాలు వెంటనే ఏర్పాటు చేయాలని గతంలో ఇదే మైన్లో దొంగల భీభత్సవం సృష్టించారని అలాంటివి పునరుత్వం కాకుండా సౌకర్యాలను ఏర్పాటు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షులు కలవేణ శ్యామ్ ,కేంద్ర కార్యదర్శి మల్లారెడ్డి, ఏరియా కార్యదర్శులు చందు మోహన్ సదయ్య,మహేందర్ రెడ్డి ,ఫిట్ సెక్రెటరీ శ్రీనివాస్, అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ నంబయ్య, కార్యకర్తలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ రక్త పోటు దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు

**శ్రీరాంపూర్, మే 17, సూర్య మేజర్ న్యూస్:**

ప్రపంచ రక్త పోటు దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున నస్పూర్ పి హెచ్సిలో శుక్రవారం రక్తపోటు బ్లడ్ ప్రెషర్ పైన అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగినది. వ్యాధులు మన జీవనశైలి, ఆహారపు అలవాట్లలో మార్పుల వలన చాలా పెరుగుచున్నవి కావున ఆరోగ్య కార్యకర్తలందరూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని దీని కోసం అందిస్తున్న వైద్య సేవలను తెలియజేయాలని ప్రతి ఒక్కరూ రక్తపు పోటు గురించి తెలుసుకొని 30 సంవత్సరములు పైబడిన వారందరూ పరీక్షలు చేయించుకోవాలని ఆరోగ్య కార్యకర్తలు గ్రామాలలో అవగాహన కలిగించాలని, అలాగే ఈ కార్యక్రమం 15 రోజుల పాటు ఉంటుందని డాక్టర్ ఎస్ అనిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశించారు.ఈ కార్యక్రమము అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేయడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగినది అని అన్నారు. ఈ అవగాహనతో మనము రక్తపోటును తగ్గించుకోవచ్చు అని దీనికి సరిపోయే మందులన్నీయు ప్రభుత్వపరంగా ఉచితంగా లభిస్తాయి ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని, ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నీరజ పి ఓ ఎం,సి హెచ్ డాక్టర్ శివప్రతాప్ పి ఓ ఎల్ సి డి, డాక్టర్ కిరణ్, డాక్టర్ సమత లింగారెడ్డి, జిల్లా మాస్ మీడియా అధికారి వెంకట్ సునీల్ ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



### నేడు వాసవి మాత

# జయంతి ఉత్సవాలు

**కాగజ్నగర్ టౌన్,మే17,సూర్య మేజర్ న్యూస్**

వాసవి మాత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కాగజ్నగర్ పట్టణంలోని ఇందిరా మార్కెట్లో గల వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నామని ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు గరేపల్లి గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జన్మదినం సందర్భంగా వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నమని అమ్మవారికి బంగారు చీరను సమర్పిస్తున్నామని ఇట్టి బంగారు చీరకు సహకరించిన సహకరించిన ఆర్యవైశ్యులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పట్టణంలోని ఆర్యవైశ్యులందరూ మరియు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వాసవి మాత ఆశీస్సులు పొందగలరని అన్నారు.



## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కాసిపేట,ఏప్రిల్ 17 సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని పలు గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని మండల అసిస్టెంట్ ఇంజనీర్ స్వర్ణలత తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు కాసిపేట టౌన్ ఫీడర్ లో మరమత్తులు నిర్వహిస్తున్నందున ఆ ఫీడర్ పరిధిలో గల కాసిపేట,చిన్నధర్మారం, ముత్యంపల్లి గ్రామాలలో విద్యుత్ అంతరాయం కలిగనుందని, కావున వినియోగదారులు సహకరించగలరని ఆమె కోరారు.

## రాష్ట్రస్థాయి శిక్షణలో జిల్లా తపస్ నేతలు

**నిర్మల్,మే 17,సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాద్లోని శ్రీ నీలకంఠ విద్యాపీఠంలో ఈ నెల16,17తేదీల్లో జరిగిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) రాష్ట్రస్థాయి అభ్యాస వర్గలో నిర్మల్ జిల్లాకు చెందిన పలువురు సంఘ బాధ్యులు పాల్గొన్నారు.సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర,విద్య ఆధారంగా జాతి నిర్మాణం,దేశభక్తి,నూతన జాతీయ విద్యావిధానం,ఆదర్శ ఉపాధ్యాయుడు, విద్యార్థుల నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర వంటి పలు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందని తపస్ నాయకులు అన్నారు.ఇందులో జిల్లా బాధ్యులు టి. నవీన్ కుమార్,జి.రాజేశ్వర్,అజయ్, ఆర్.రాజేశ్వర్, విఠల్ రెడ్డి,దత్తురాం పటేల్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకి నాణ్యమైన విత్తనాలు అందించాలి



**బోథ్, మే 17,సూర్య మేజర్ న్యూస్**

ఖరీఫ్ సీజన్లో రైతులకి నాణ్యమైన పత్తి, సోయాబిన్ విత్తనాలను ప్రభుత్వం సర్టిఫాయిడ్ చేసిన విత్తనాలను అందించాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సరిహద్దుల్లో మహారాష్ట్ర ఉండడం తో నకిలీ విత్తనాలు వచ్చే అవకాశం ఉండడంతో రైతులు ఆ విత్తనాలు తీసుకొని నష్టపోయే పరిస్థితి ఉంది. దీనిపైన జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు,విజిలెన్స్ టాస్క్ ఫోర్స్ అధికారులు, కలిసి నకిలీ విత్తనాలు అమ్ముకునే వారిపైన దృష్టి చారించవలసిన అవసరం ఉంది అని తెలిపారు. రైతులు తీసుకునే విత్తనాల రకాలు రాసి 659, మనిమేకర్, ప్లాటినం, చంద్ర గోల్డ్, రాసి 797 సోయాబిన్ లో ఉన్న రకాలు కూడా గ్రీన్ గోల్డ్, ఈగల్ వివిధ రకాలైన విత్తనాలను రైతుకి భరోసా ఉండే విధంగా ,విత్తనాలు తీసుకోవలిసిన అవసరం ఉందని అయన ఒక ప్రకటనలో తెలియపరచడం జరిగింది. రైతులు విత్తనం జర్మినేషన్ ఉన్న కూడా ఏపుగా పెరిగి పూత కాయ రానటువంటి పరిస్థితి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం దూర దృష్టితో ఆలోచించి రైతులకి సర్టిఫాయిడ్ చేసిన విత్తనాలను అందించినట్లయితే ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుంది. మరొక పక్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విత్తన రాయితీ చట్టాన్ని అములు చేసేవిధంగా కృషి చేయవలిసిన అవసరం ఉంది. ఈ కార్యక్రమం లో రైతులు జి. రాజేశ్వర్ రెడ్డి, నారాయణ, స్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగ అవార్డు గ్రహీతకు ఘనంగా సన్మానం

**భైంసా,మే 17,సూర్య మేజర్ న్యూస్**



108 వాహనంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తున్న పూజారి లక్ష్మణ్ అత్యవసర సమయంలో రోగులకు అందిస్తున్న సేవలకు గాను ఆయనను జీవీకే సంస్థ "ఉత్తమ ఉద్యోగ అవార్డును" అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను బహుజన సంఘ నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్నాబాహు సాటె విగ్రహ కమిటీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి

**పెంబి, మే 17, సూర్య మేజర్ న్యూస్:**

ద్విచక్ర వాహనం అదుపు తప్పి చెట్టుకు ఢీ కొని వ్యక్తి మరణించిన ఘటన శుక్రవారం పెంబి గ్రామ శివారులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం వార సంత కోసం ఖానాపూర్ మండలం రాజుల మడుగు (అడవి సారంగాపూర్ ) గ్రామానికి చెందిన సీడెం సోనేరావు (57) అనే రైతు పెంబి మండల కేంద్రానికి వచ్చి తిరుగు ప్రయాణంలో పెంబి గ్రామ శివారులోని మూల మలుపు వద్ద మృతుడు నడిపే ద్విచక్ర వాహనం అదుపు తప్పి చెట్టుకు ఢీ కొని తలకు గాయమై అక్కడికక్కడే మరణించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శంకర్ తెలిపారు.



## విలేకరిని బెదిరించిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి

### -తెలంగాణ బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ సుంకెట పోశెట్టి

**భైంసా,మే 17,సూర్య మేజర్ న్యూస్**



సారంగాపూర్ మండల నవతెలంగాణ పత్రిక విలేకరి లక్ష్మి నారాయణ ను బెదిరించిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ సుంకెట పోశెట్టి డిమాండు చేశారు. అక్రమ చెరువులో మట్టి తరలింపు పై "యధావిధంగా మట్టి దందా"అనే శీర్షిక రాస్తే అక్రమ తవ్వకాలకు పాల్పడిన మాజి కో-ఆప్షన్ సభ్యుడు షేక్ అహ్మద్ అనే వ్యక్తి పై చట్టపరమైన, చర్యలు తీసుకోవాలని,లేని ఎడల జర్నలిస్ట్ సంఘాలతో కలిసి జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని సుంకేట పోశెట్టి అన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు స్వీట్ల పంపిణీ



**ఆసిఫాబాద్ ప్రతినిధి 17 మే సూర్య మేజర్ న్యూస్**

మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని డిపోల్లో శుక్రవారం ఉద్యోగస్తులకు సీట్లు పంపిణీ చేశారు. మే 14న రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో రూపాయలు 24.23 కోట్లు ఆదాయం తెచ్చినందుకు ఆసిఫాబాద్ డిపోలో డిపో మేనేజర్ విశ్వనాథ్, ఎస్టిఐ సరియా చేతుల మీదుగా ఉద్యోగస్తులకు సీట్లు పంపిణీ చేశారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ ఇలాగే అందరూ కష్టపడి డిపో ఆదాయాన్ని పెంచాలని అన్నారు.

### ఇష్టం లేని వివాహం చేశారని

## యువకుడు ఆత్మహత్య

**వాంకిడి, మే 17,సూర్య మేజర్ న్యూస్,**

వాంకిడి మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన వడ్డె ఉమేష్ కు ఇష్టం లేని వివాహం జరిపించారని మనస్తాపానికి గురైన ఉమేష్ పెళ్లై నెల రోజులు గడవక ముందే ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై సాగర్ తెలిపిన వివరాల ప్రకారం వాంకిడి మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన వడ్డె బాపురావు కుమారుడు వడ్డె ఉమేష్(27)కు ఈ నెల 5న సుర్దాపూర్ గ్రామానికి చెందిన లెండ్గురె పోశెట్టి కూతురితో వివాహం జరిపించారు. కాగా కుటుంబ సభ్యులు గురువారం నవదంపతులకు కార్యం ఏర్పాటు చేశారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఉమేష్ అదే రోజు మధ్యాహ్నం ఇంట్లోని కూలర్ మోటరు పాడైపోయిందని ఆసిఫాబాద్ వెళ్లి బాగు చేయించి తీసుకువస్తానని కుటుంబ సభ్యులకు తెలిపి తన ద్విచక్ర వాహనంపై వెళ్లాడు. వెళ్లిన కొద్ది సేపటికే తండ్రి అయిన బాపురావుకు ఫోన్ చేసి తాను వంకాయ తోటలో ఉన్నానని. తోటలోని పురుగుల మందును బీరు (మద్యం) లో కలిపి తాగినట్లు తెలిపారు. దీంతో హూటాహూటిన ఉమేష్ తండ్రి వారి వంకాయ తోటకు వెళ్లి చెట్టు కింద నీరసంగా కూర్చుని ఉన్న కుమారుడిని గమనించి ఏమైందని అడగగా తనకు ఇష్టం లేని వివాహం జరిపించడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు పేర్కొన్నాడు. వెంటనే గ్రామస్తుల సహాయంతో ఉమేష్ను ఆసిఫాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లే క్రమంలో పరిస్థితి విషమించి మార్గ మధ్యలోనే మృతి చెందాడు. మృతుడి తండ్రి బాపురావు శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై. సాగర్ తెలిపారు.

## తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

### - ధాన్యం కొనుగోలులో అలసత్వం వద్దు.
### - మంచిర్యాల జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్



**బెల్లంపల్లి, మే 17, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మండలంలోని చంద్రవెల్లి గ్రామంలోని ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ పరిశీలించారు. గురువారం రాత్రి కురిసిన అకాల వర్షంతో చంద్రవెల్లి గ్రామంలో ఐకేపీ కొనుగోలు కేంద్రంలో కళ్ళంలో రైతులు ఆరబోసిన వరిధాన్యం తడిసి పోయింది. దాదాపు రెండు వేల క్వింటాళ్ల ధాన్యం కళ్ళాల్లో రైతులు ఆరబోసారు.ఐకేపీ ధికారులు తమ ధాన్యం కొనుగోలు చేయకపోవడంతోనే అకాల వర్షానికి ధాన్యం తడిసి పోయి నష్టపోయినట్లు రైతులు కలెక్టర్ కు తెలిపారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ రైతుల ధాన్యాన్ని నిల్వ ఉండకుండా చూడాలని అకాల వర్షాలు సంభవిస్తున్న విషయాన్ని ఐకెపి అధికారులు సిబ్బంది గమనించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తడిచిన ధాన్యాన్ని ఎండబోసి తేమ లేకుండా చూడాలని రైతులను కోరారు. చంద్రవెల్లి కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతులు ఇబ్బందులకు గురికాకుండా అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ధాన్యం కొనుగోలు కేంద్రం కమిటీ సభ్యురాలు శ్రీలత,ఐకేపీ సీ సీ రాజనాల సుందరేష్, పెద్ద సంఖ్యలో రైతులు ఉన్నారు.

## పాఠశాల మరమత్తులు ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలి

### - పనుల్లో నాణ్యతా ప్రమాణాలు ముఖ్యం
### - జిల్లా అడిషనల్ కలెక్టర్ బి రాహుల్

**బెల్లంపల్లి, మే 17, సూర్య మేజర్ న్యూస్:**

జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పాఠశాల మరమ్మత్తు పనులు ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని అందుకు గుత్తేదారులు పాఠశాల కమిటీలు సమన్వయంతో పని చేయాలని మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బి రాహుల్ తెలిపారు. శుక్రవారం బెల్లంపల్లి మండలంలోని మోతుగూడ, చంద్రవెల్లి గ్రామాలతో పాటు బెల్లంపల్లి పట్టణంలోని నెంబర్ టు ఇంక్లైన్ బస్తి ఉన్నత పాఠశాలలో కొన సాగుతున్న మరమ్మతు పనులను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ తో కలిసి అడిషనల్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు చేపట్టిన గుత్తేదారులు అన్ని రకాల పనులు ఈ నెలకు పూర్తి చేయాలని పాఠశాలలు ప్రారంభమవుతే వరవతులు పూర్తికాని పాఠశాలకు బెంచీలు రావని ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. చేపట్టిన పనుల్లో నాణ్యత ప్రమాణాలు ప్రధానంగా చూడాలని తక్కువ సమయం ఉన్నందున అదనంగా కష్టపడి పాఠశాలల మరమత్తు లు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని గుత్తేదారులకు అడిషనల్ కలెక్టర్ సూచించారు. ఎప్పటికప్పుడు పనులను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని అడిషనల్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా విద్యాధికారి యాదయ్య మండల విద్యాధికారి పి మహేశ్వర్ రెడ్డి, సెక్టోరియల్ ఆఫీసర్లు శ్రీనివాస్,చౌదరి,ఎం పీ డీ వో మహేందర్,ఎం పీ వో శ్రీనివాస్ ,పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



# విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పాఠశాలలు సిద్ధంగా ఉండాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి




**మంచిర్యాల ప్రతినిధి,మే17, సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థులు సకల సౌకర్యాలతో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులను వేగవంతం చేసి 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పాఠశాలలను సిద్దం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో పాఠశాలల అభివృద్ధి, ధరణి, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రైస్ మిల్లులకు ధాన్యం తరలింపు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించి తరగతులు ప్రారంభం అయ్యేలోగా పాఠశాలలను సిద్ధం చేయాలని, ప్రతి పాఠశాలలో త్రాగునీరు, మూత్రశాలలు, విద్యుత్, బాలికల ప్రత్యేక మూత్రశాలలతో పాటు ఆయా పాఠశాలల్లో నెలకొన్న చిన్న, పెద్ద మరమ్మత్తులను వేగవంతం చేయాలని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు ఏకరూప దుస్తుల తయారీ కోసం ఇప్పటి వరకు 17 జిల్లాలకు ఒక జత దుస్తుల కోసం బట్ట పంపిణీ చేయడం జరిగిందని, మిగతా జిల్లాలకు 2/3 రోజులలోగా అందించడం జరుగుతుందని, తరగతులు ప్రారంభం నాటికి దుస్తులను తయారు చేసే విధంగా అధికారులు చొరవ చూపాలని తెలిపారు. జూన్ 12వ తేదీలోగా అభివృద్ధి పనులు, పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధరణిలో భూ సంబంధిత సమస్యల పరిష్కారం కొరకు అందిన దరఖాస్తులపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం ద్వారా 1 లక్షా 38 వేల దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, ధరణిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను ఈ నెల చివరి వరకు పూర్తి చేసే విధంగా రాజస్వ మండల అధికారులు, తహశిల్దార్లతో సమీక్ష నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందిస్తున్న దరఖాస్తులపై సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని, ఇప్పటి




వరకు 34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. సి.ఎం. ఆర్. ప్రక్రియ వేగవంతం చేసి రైస్ మిల్లర్లతో సమన్వయం చేసుకుంటూ నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి, మరమ్మత్తు పనులు, వివరాలను ప్రతి రోజు పర్యవేక్షించడం జరుగుతుందని, ఇందులో భాగంగా విద్యాశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, ఇంజనీరింగ్ విభాగం అధికారుల సమన్వయంతో పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు ఏకరూప దుస్తులు సకాలంలో అందించేందుకు గ్రామీణాభివృద్ధి శాఖ, సెర్ప్ ఆధ్వర్యంలో కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేసి స్వయం సహాయక సంఘాల సభ్యులతో దుస్తులు తయారు చేయించడం జరుగుతుందని తెలిపారు. వివిధ రకాల భూ సమస్యల పరిష్కారం ధరణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందని, ఈ క్రమంలో ధరణిలో సమస్యలు పరిష్కరించేందుకు రాజస్వ మండల అధికారి, తహశిల్దార్ల క్యాటగిరీల వారిగా వివరాలు కనిపించే విధంగా ఆప్షన్ కల్పించాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారుల నుండి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు తక్షణమే కేటాయించి పరిష్కార చర్యల పురోగతిపై పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 136, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 89, మెప్మా ఆధ్వర్యంలో 10, డి.సి.ఎం.ఎస్. ఆధ్వర్యంలో 51 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల మేరకు రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ట్యాబ్ లలో నమోదు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి, ఇన్చార్జ్ పౌరసరఫరాల శాఖ అధికారి హరికృష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గోపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంసీపీఐయూ పార్టీలో మళ్ళీ చేరిన వెంకటేష్

**బెల్లంపల్లి, మే 17, సూర్య మేజర్ న్యూస్:**




అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎం సీ పీ యూ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మళ్ళీ తిరిగి స్వంత గూటికి వెళ్లారు. శుక్రవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎం సీ పీ ఐ యూ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు ,పార్టీ రాష్ట్ర కార్యదర్శి సబ్బని సాంబయ్య సమక్షంలో వెంకటేశ్ ఎం సీ పీ ఐ యూ పార్టీ లో చేరారు.ఆయనకు సాంబయ్య పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో విప్లవ పార్టీలను వాక్యం చేసేందుకు తమ పార్టీ కృషి చేస్తుందన్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎం సిపిఐ పార్టీ పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 23 జిల్లాల్లో పార్టీ కమిటీలు ఉన్నాయని దేశంలో 29 రాష్ట్రాల్లో 18 రాష్ట్రాల్లో తమ పార్టీ కార్యకలాపాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సీ పీ ఐ యూ పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బనిరాజేంద్ర ప్రసాద్,జిల్లా మహిళా అధ్యక్షురాలు దుర్గం లక్ష్మి,నాయకులు కామెర పద్మ, కామెర రాజ రాము తదితరులు పాల్గొన్నారు.

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

**లక్ష్మణ చాంద: మే 17,సూర్య మేజర్ న్యూస్,**

మండల కేంద్రంలోని పీచర గ్రామంలో శుక్రవారం రోజున నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిన్ సాం గ్వాన్ వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జానకి, ఏవో ప్రవీణ్ కుమార్, ఐకెపి సిబ్బంది ఉన్నారు.



### వరి ధాన్యం కొనుగోలు

## ప్రక్రియను వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**నిర్మల్ ,మే 17, సూర్య మేజర్ న్యూస్**

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరి ధాన్యం కొనుగోలు పై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్ణీత గడువులోపు వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అకాల వర్షాలు కురుస్తున్నందున ధాన్యం తడిసిపోకుండా ఉండేందుకు రైతులకు సరిపడినన్ని టార్పాలిన్ లు, దాన్యం సంచులను అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యపు వివరాలను ట్యాబ్ ఎంట్రీ చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలను సంబంధిత అధికారులు నిరంతరంపర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు మాత్రమే రైతుల నుంచి వరి కొనుగోలు చేపట్టాలని, అదనపు ధాన్యాన్ని రైతుల నుంచి తీసుకోవద్దని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఆర్డీవో విజయలక్ష్మి, డీఎస్ వో శ్రీకళ, సివిల్ సప్లయిస్ డీఎం నందిత, జిల్లా వ్యవసాయశాఖా అధికారి అంజిప్రసాద్, డీ సీ వో నర్సయ్య, ఏ డి మార్కెటింగ్ ఆశ్వాక్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపడుతున్న

# పనులు నిర్ణిత గడువులోగా పూర్తిచేయాలి

**- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**నిర్మల్ ప్రతినిధి,మే 16, సూర్య మేజర్ న్యూస్**

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపడుతున్న పనులు నిర్ణిత గడువులోగా పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, పెండింగ్ ధరణి దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తుల వివరాలు, వరి ధాన్యం కొనుగోలు, కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) సరఫరా ప్రక్రియ వంటి అంశాలపై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాలో పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు, మరమ్మత్తులు కొనసాగుతున్నాయని, నిరంతరం పనులను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. జూన్ 5 లోపు పనులన్ని పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ కోసం అన్ని చర్యలు చేపట్టామని, ఇప్పటికే విద్యార్థుల నుండి దుస్తులకు సంబంధించిన కొలతలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను కల్పించామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, సరిపడినన్ని ధాన్యం సంచులు, ప్యాడి క్లీనర్స్, తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు అందుబాటులో ఉంచినట్లు వివరించారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) సరఫరాను వేగవంతం చేశామని, నిర్దేశించిన గడువులోపు ప్రక్రియను పూర్తి చేస్తామని కలెక్టర్




వివరించారు. పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను, సీఎం ప్రజావాణి దరఖాస్తుల పూర్తికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డి ఆర్ ఓ భుజంగ్ రావ్, ఆర్ డిఓ లు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, డీఈఓ రవీందర్ రెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి,ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులన్నీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**నిర్మల్ ,మే 17, సూర్య మేజర్ న్యూస్**

అమ్మఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులన్నీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నిర్మల్ గ్రామీణ మండలంలోని కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నాణ్యత ప్రమాణాలు పాటించి జూన్ 5వ తేదీ లోపు పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్, త్రాగునీరు, మరుగుదొడ్లకు నీటి సరఫరా, స్లాబ్ ల మరమ్మతులు, ప్రహరీ గోడల మరమ్మత్తులు, వంటి పనులను చేపట్టాలని సూచించారు. పనులు పూర్తి కావడానికి ముందు పూర్తయిన తర్వాత ఫోటోలతో కూడిన వివరాల నివేదికలను పంపాలని ఆదేశించారు. పనుల నిర్వహణకు గ్రామంలో గల మహిళా సంఘాల సహకారం తీసుకోవాలని సూచించారు. ఇన్చార్జిగా కేటాయించబడిన అధికారి పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు.

### రత్నాపూర్ కాండ్లి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

అనంతరం నిర్మల్ గ్రామీణ మండలంలోని రత్నాపూర్ కాండ్లి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరి కొనుగోలు ప్రక్రియ నిరంతరం కొనసాగాలని అధికారులను ఆదేశించారు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని తెలిపారు. అకాల వర్షాలు కురుస్తున్నందున వరి ధాన్యాలు తడవకుండా ఉండేందుకు రైతులకు సరిపడినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యపు సంచుల కొరత రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన వారి ధాన్యపు వివరాలను కచ్చితంగా ట్యాబ్ ఎంట్రీ చేయాలని ఆదేశించారు. వరి కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, అవసరమైతే లారీలు, కూలీల సంఖ్యను పెంచాలని తెలిపారు. వరి కొనుగోలు ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు మాత్రమే రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. ప్యాడీ క్లీనింగ్ మిషన్ల ధాన్యాన్ని శుభ్రపరిచే విధంగా అధికారులు రైతులను ప్రోత్సహించాలని సూచించారు.

### అమ్మ ఆదర్శ పాఠశాల పనులన్నీ జూన్ 5లోపు పూర్తి చేయాలి

ఆ తర్వాత... లక్ష్మణ చందా మండలంలోని పిచర గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 5 లోపు పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా చేపట్టబోయే పనులు నాణ్యంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమాలలో డి ఈ ఓ రవీందర్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డీఎం శ్రీకళ, జిల్లా సహకార శాఖ అధికారి నర్సయ్య, ఎంపిడిఓ లు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



### విలేఖరిని బెదిరించిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలి



**ఖానాపూర్ రూరల్, మే 17,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా సారంగాపూర్: మండల నవతెలంగాణ, పత్రిక విలేఖరి లక్ష్మీ నారాయణను చంపేస్తా అని బెదిరించిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద్ నాయక్ డిమాండు చేశారు. అక్రమంగా చెరువులో మొరం తరలింపు పై యధేచ్ఛగా.. మట్టి, మొరం దందా. అనే శీర్షిక" రాస్తే అక్రమ తవ్వకాలు పాల్పడిన మాజీ కో ఆప్షన్ సభ్యుడు షేక్ అహ్మద్ అనే వ్యక్తి పై చట్టపరమైన, చర్యలు తీసుకోవాలి, లేని ఎడల జర్న లిస్ట్ సంఘాలతో కలిసి జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు, చేస్తామని గోవింద్ నాయక్ అన్నారు.

### కాలనీలో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

**నిర్మల్ ,మే 17, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని 33వ వార్డు భాగ్యనగర్ కాలనీలో డ్రైనేజీలు నిండిపోయి అపరిశుభ్రత ఏర్పడడంతో కాలనీవాసులు కాంగ్రెస్ యువనాయకుడు శ్రీకాంత్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన తక్షణమే స్పందించి మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్కు ఫోన్‌ద్వారా సమాచారంఅందించారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి డ్రైనేజీలను శుభ్రపరిచి సమస్యను తీర్చారు. కాలనీవాసులు యువ నాయకులు శ్రీకాంత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



### రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**కాసిపేట,ఏప్రిల్ 17 సూర్య మేజర్ న్యూస్**

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన కాసిపేట మండలంలోని సోమగూడెం దగ్గర చోటుచేసుకుంది. శుక్రవారం సంగారెడ్డి జిల్లాకు చెందిన మంగలి ప్రసాద్ అతి వేగంగా ఐచర్ వ్యానును నడుపుతుండగా సోమగూడెం బైపాస్ రోడ్డు లో లారీనీ డి కొట్టగా జగన్నాథుల దేవేందర్(33) అక్కడికక్కడే మరణించగా, పిండి రమేష్ కు గాయాలు అయ్యాయి.జగన్నతుల రాజు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాసిపేట ఎస్ఐ వి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

### ఆర్థిక సాయం అందజేసిన కాసిపేట 2 గని కార్మికులు

మందమర్రి టౌన్, మే 17, సూర్య మేజర్ న్యూస్.

మందమర్రి ఏరియాలోని కాసిపేట-2 గనిలో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు అకాల మరణం చెందిన సీనియర్ మైనింగ్ సర్దార్ మచ్చ రమేష్ కుటుంబానికి తోటి గని ఉద్యోగులు విరాళాన్ని సేకరించి అందజేశారు. గని కార్మికులు అందరూ కలిసి సేకరించిన విరాళం 1,10,100 రూపాయల నగదును గని కార్మిక సంఘాల నేతలు శుక్రవారం పట్టణంలోని సిఐఎస్ఎఫ్ కాలనీ లోని రమేష్ నివాసంలో ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ తమ తోటి ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలని, తమ వంతు బాధ్యతగా ఆర్థిక సహాయం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గని పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ సుభాష్ చంద్రబోస్, మైనింగ్ సర్దార్ కేతన్, వినోద్, టిబిజికెఎస్ నాయకులు సారంగపాణి, సిఐటియు గని పిట్ కార్యదర్శి సురేష్, ఐఎన్టీయూసీ నాయకులు కారకూరి తిరుపతి, రాజ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

